Andhra Jyothi_30 March 2018

# ఆరోగ్యానికి అరకొర ఖర్చే!

- కేటాయింపుల్లో సగం కూడా వెచ్చించలేదు
- అత్యధికం 'ప్రైవేటు' కాన్పులే
- రాష్ట్రంలో లింగనిష్పత్తి 959-1000
- ప్రసూతి, శిశు మరణాలపై సమీక్షల్లేవ్: కాగ్



హైదరాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): వైద్య ఆరోగ్య శాఖను బలోపేతం చేస్తున్నామని, పెద్దఎత్తున నిధులు కేటాయిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా.. అందుకు తగ్గట్టుగా నిధులు విడుదల కావట్లేదని, ఖర్చు జరగడం లేదని కాగ్ తేల్చింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి సర్కారు కేటాయించిన బడ్జెట్, రుణాలు కలిపి మొత్తం రూ.8,083.51 కోట్లు కాగా ఖర్చు చేసింది రూ.4,872.03 కోట్లేనని వెల్లడించింది. మరికొన్నింటికి భారీగా నిధులు కేటాయించినా ఒక్క పైసా విడుదల చేయని పరిస్థితి కూడా ఉందని నివేదికలో వివరించింది. ఉదాహరణకు బీబీనగర్‌లో నిర్మించతలపెట్టిన నిమ్స్‌కు రూ.40 కోట్లు కేటాయించినా.. ఒక్క పైసా విడుదల చేయలేదు. తెలంగాణ వైద్య విధాన పరిషత్‌కు రూ.37 కోట్లు కేటాయించినా నిధులేమీ విడుదల చేయలేదు. హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రికి రూ.23.04 కోట్లు కేటాయించి రూ.75లక్షలు విడుదల చేశారని కాగ్ నివేదికలో వెల్లడైంది.

- రాష్ట్రంలో జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం కింద చేపట్టిన కార్యక్రమాలపై కాగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది.
- ఉచిత మందుల పంపిణీకి 2014-17 నడుమ కేటాయించిన రూ.83.99 కోట్లలో కేవలం రూ.10 కోట్లే ఖర్చు చేశారు.
- సర్కారు దవాఖానాల్లో కాన్పులు 2013-14లో 69 నుంచి 2016-17 నాటికి 42 శాతానికి తగ్గిపోయాయి. సిజేరియన్ కాన్పులు ప్రైవేటులో 31 నుంచి 58 శాతానికి పెరిగాయి. మొత్తం కాన్పుల్లో 45 శాతం సిజేరియన్ అయితే అందులో 67 శాతం ప్రైవేటు ఆస్పత్రుల్లోనే జరిగాయి.
- రాష్ట్రంలో ప్రతి 1000మంది మగపిల్లలకు 2012-13లో 925 మంది ఆడపిల్లల పుట్టుక ఉండగా.. 2016-17 నాటికి అది 959-1000కి పెరిగింది.
- 2012-17 మధ్య నిర్మించిన 21 పీహెచ్‌సీల్లో సిబ్బంది లేక 19 వాడుకలోకి రాలేదు. మొత్తం పీహెచ్‌సీల్లో 43% సిబ్బంది కొరత ఉంది.
- నాణ్యమైన వైద్యం లేక ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు.
- రాష్ట్రంలో ప్రసూతి, శిశు మరణాల సమీక్షే నిర్వహించలేదు.

Andhra Jyothi_30 March 2018

# ప్రైవేటు స్కూళ్లే ముద్దు

## సర్కారీ బడులు మాకొద్దు..!.. అక్కడ పెరుగుతున్నారు.. ఇక్కడ తగ్గుతున్నారు

- విద్యాహక్కు చట్టం అమలవట్లేదు
- పెరుగుతున్న డ్రాపౌట్ల సంఖ్య
- ప్రవేశాల్లేని పాఠశాలలు పెరుగుతున్నాయ్



హైదరాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): తెలంగాణలో విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదని కాగ్ నివేదిక తేల్చి చెప్పింది. ప్రతి అంశంలోనూ విద్యాశాఖ విఫలమైందని పేర్కొంది. ప్రభుత్వ పాఠశాలలపై నిర్లక్ష్యం వహిస్తుండడంతో ప్రైవేటు పాఠశాలలు లబ్ధి పొందుతున్నాయని తెలిపింది. 2014-17 మధ్య కాలంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య సుమారు 1.12 లక్షలు తగ్గిపోగా.. ప్రైవేటు పాఠశాలల్లో 61వేల వరకు పెరిగినట్లు వివరించింది. ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రవేశాలు 20వేలు తగ్గగా.. ప్రైవేటులో 3వేలు పెరిగింది. అదేసమయంలో ప్రైవేటులో ఫీజులు ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారని పేర్కొంది. మధ్యలో బడి మానేసే విద్యార్థుల(డ్రాపౌట్) సంఖ్యా ఎక్కువగానే ఉందని నివేదికలో వెల్లడించింది. ఎస్సీ, ఎస్టీ బాలికల విషయంలో ఇదీ బాగా ఎక్కువగా ఉన్నట్లు తేలింది. సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టుకు అటు కేంద్రం నుంచి, ఇటు రాష్ట్రం నుంచి కూడా నిధుల కోత తప్పలేదు.

### మరికొన్ని ముఖ్యాంశాలు..

- 2014-17 మధ్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల సంఖ్య 0.42 శాతం పెరగ్గా.. ప్రైవేటు ప్రాథమిక పాఠశాలల సంఖ్య 12.75 శాతం పెరిగింది.
- డ్రాపౌట్ రేటు విషయానికొస్తే ప్రాథమిక స్థాయిలో 8%, ప్రాథమికోన్నత స్థాయిలో 6% ఉంది. ఎస్సీల్లో ప్రాథమిక స్థాయిలో 5% ఉండగా ప్రాథమికోన్నత స్థాయిలో 3% ఉంది. ఎస్టీల్లో 12%, 7%గా ఉంది.
- ఇతర గ్రామాల్లోని పాఠశాలల్లో చదివేందుకు వెళ్లే విద్యార్థులకు ప్రభుత్వం రవాణా చార్జీలు అందించడంలో విఫలమైంది.
- ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఎక్కడా సరిగ్గా పాటించడం లేదు. ప్రతి పాఠశాలలోనూ ఉపాధ్యాయుల కొరత ఉంది. పాఠశాలల నిర్మాణ పనులు మూడేళ్లుగా అసంపూర్తిగానే ఉన్నాయి.

### 'తెలుగుతల్లి ప్రాంగణాని'కి నిర్లక్ష్యపు గ్రహణం

నిధులు, వసతులు అన్నీ ఉన్నా.. అధికారుల నిర్లక్ష్యం వల్ల శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో తెలుగుతల్లి ప్రాంగణం కార్యరూపం దాల్చలేదని కాగ్ వెల్లడించింది. ఆరేళ్లుగా ఈ ప్రాంగణాన్ని నిర్మించకపోవడంతో రూ.8.79 కోట్ల యూజీసీ సాయాన్ని కోల్పోవడమే గాక విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యారని పేర్కొంది.

| | |
|---|---|
| మరుగుదొడ్లు లేని పాఠశాలలు | 1261 |
| వంటపాత్రలు లేని పాఠశాలలు | 9192 |
| ఆటస్థలం లేనివి | 12,768 |
| ప్రహరీ, కంచె లేనివి | 11,028 |

**ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రవేశాల్లో తేడా(పిల్లల సంఖ్య లక్షల్లో)**

| సంవత్సరం | ప్రాథమిక పాఠశాలలు | | ప్రాథమికోన్నత పాఠశాలలు | |
|---|---|---|---|---|
| | ప్రభుత్వ | ప్రైవేటు | ప్రభుత్వ | ప్రైవేటు |
| 2014-15 | 14.64 | 16.64 | 9.37 | 7.82 |
| 2015-16 | 14.17 | 17.62 | 9.33 | 9.14 |
| 2016-17 | 13.52 | 17.25 | 9.17 | 7.85 |
| భేదం:7.68% తగ్గుదల | | 3.70%పెరుగుదల | 2.15% తగ్గుదల | 0.38% పెరుగుదల |

Andhra Jyothi_30 March 2018

# కడిగి పారేసిన 'కాగ్'




(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి): రిజిస్ట్రేషన్ శాఖలో భారీగా జరిగిన అవకతవకలను 'కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్)' బట్టబయలు చేసింది. గురువారం కాగ్ తన వార్షిక నివేదికను విడుదల చేసింది. అనేక ప్రభుత్వ పథకాల అమలుతోపాటు అభివృద్ధి పనుల్లో వైఫ ల్యాలను ఎత్తిచూపింది. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా పరిధిలోని పలు రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో రిజిస్ట్రేషన్ల ఫీజుల వసూళ్లు, స్టాంప్ డ్యూటీ వసూళ్ల విషయంలో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టం జరిగిందని కాగ్ వెల్లడించింది. అనేక రిజిస్ట్రేష న్లకు సంబంధించి తక్కువ ఫీజులు వసూలు చేసినట్లు వెల్ల డించింది. 'పారిపాసు' పద్ధతిని అనుసరించి రూపొందించిన దస్తావేజుల ద్వారా తీసుకున్న రుణాలపై రూ.0.5శాతం రిజిస్ట్రేషన్ ఫీజు వసూలు చేయాలి. కానీ ఒక పారిశ్రామిక సంస్థ సాధారణ తనఖా, దస్తావేజుల డిపాజిట్‌పై తనఖా, చరాస్తులపై తనఖా ద్వారా తమ ఆస్తులను పారిపాసు పద్ధతిలో తనఖాపెట్టి ఒకటి కంటే ఎక్కువ ఆర్థిక సంస్థల నుంచి రుణాలు తీసుకుంది. కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో తనిఖీ చేసినపుడు రెండు డాక్యుమెంట్లలో రూ. 1,752.74 కోట్ల రుణ సౌకర్యం పొంది నట్లు వెల్లడైంది. సదరు సంస్థ ఆస్తులను పారిపాసు పద్ధ తిలో తనఖాపెట్టి రుణసౌకర్యం పొందింది. ఈ ప్రకారం తీసుకున్న రుణ సౌకర్యంపై 0.5శాతం ఫీజు వసూలు చేయాలి. కానీ అలా కాకుండా దస్తా వేజుకు రూ.10వేల చొప్పున రిజిస్ట్రేషన్ ఫీజు మాత్రమే వసూలు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు పాటించకపోవడం వల్ల రిజిస్ట్రేషన్‌శా ఖకు రూ. 8.76 కోట్ల నష్టం జరిగింది. అలాగే వ్యవసా యేతర భూముల మార్పిడికి సంబంధించి ఆస్తుల విలువ తగ్గించారు. తద్వారా సుంకాలు, ఫీజులు తక్కువగా విధిం చారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా ముగ్గురు జిల్లా రిజిస్ట్రార్లు, 13మంది సబ్ రిజిస్ట్రార్ల పరిధిలో రికార్డులను పరిశీలించగా 20డాక్యుమెంట్లకు సంబంధించి రూ. 20.5 కోట్ల విలువ చేసే ఆస్తులను రూ.8.27 కోట్లుగా చూపించారు. అలాగే నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలకు కాంపోజిట్ విలువలను తగ్గించి రూ.44. 27లక్షల సుంకాలు, ఫీజులు తక్కువ విధించారు. ఇలా తక్కువ ఫీజులు వసూలు చేసిన వాటిలో తూర్పు రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంతో పాటు ఇబ్రహీంపట్నం, కొడంగల్, కూకట్ పల్లి, తాండూరు, వల్లభ్‌నగర్ సబ్ రిజిస్ట్రేషన్ కార్యాల యాలు ఉన్నాయి. అభివృద్ధి ఒప్పందాలతో కూడిన సాధా రణ పవరు పట్టా దస్తావేజులపై కూడా స్టాంప్ డ్యూటీ తక్కువ వసూలు చేశారు. బహుళ అంతస్తుల భవనాలు, వ్యక్తిగత గృహాలుగా స్థలాన్ని అభివృద్ధి పరచడం కోసం చేసుకున్న ఒప్పందాలకు సంబంధించిన నాలుగు దస్తావేజు లపై శేరిలింగంపల్లి సబ్ రిజిస్ట్రార్ రూ.78.95లక్షల స్టాంప్ డ్యూటీ తక్కువ వసూలు చేశారు. అలాగే స్థిరాస్తి అమ్మకపు ఒప్పందాలకు సంబంధించిన డాక్యుమెంట్లను తప్పనిసరిగా రిజిస్టర్ చేయాలి. హయత్‌నగర్, మల్కాజిగిరి, కుత్బుల్లా పూర్, శేరిలింగంపల్లి, శామీర్‌పేటలలో ఇలా చేయకపో వడం వల్ల లక్షలాది రూపాయల నష్టం జరిగింది. డాక్యు మెంట్లను తక్కువగా వర్గీకరించడం వల్ల స్టాంప్ డ్యూటీ , రిజిస్ట్రేషన్ ఫీజులు తక్కువ విధించారు. తూర్పు రంగారెడ్డి రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో తండ్రికి బదులు మరొకరు (అంకుల్) పేరున పరిష్కార లావాదేవీ దస్తావేజు రిజిస్టర్ చేశారు. అలాగే పశ్చిమ రంగారెడ్డి డీఆర్ పరిధిలో ఆస్తిపం పకాలకు సంబంధించిన డాక్యుమెంట్లను అభివృద్ధి ఒప్పం దంతో కూడిన జీపీఏ చేశారు. అలాగే బహుమతి, అమ్మ కపు దస్తావేజులపై సుంకాలు తక్కువ విధించారు. కొన్నిచోట్ల అసలు విధించలేదు. పశ్చిమ రంగారెడ్డి జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో 11బహుమతి దస్తావేజులు తనిఖీ చేయగా రూ.22.64లక్షల బదిలీ సుంకాన్ని విధించలేదని తేలింది. అంతేకాక రెండు డాక్యుమెంట్లకు సంబంధించి స్టాంప్ డ్యూటీ రేటును తక్కువ తీసుకోవడం వల్ల మరో రూ. 2.87లక్షల నష్టం జరిగింది. లీజు దస్తావేజులపై కూడా స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు తక్కువ విధించారు.

## ఫ్యాబ్‌సిటీ అభివృద్ధిలో విఫలం

లక్షలాది మందికి ఉపాధి కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఫ్యాబ్ సిటీని అభివృద్ధి చేయడంలో విఫలమయ్యారని కాగ్ ప్రభుత్వాన్ని ఆక్షేపించింది. అలానే ఐటీఐఆర్ ప్రాజెక్టు అమలు విషయంలో కూడా వైఫల్యం చెందినట్లు ఆక్షేపించింది. సెమీ కండక్టర్ల తయారీ పరిశ్రమ అభి వృద్ధి కోసం ఏర్పాటు చేయద లిచన ఫ్యాబ్‌సిటీ విషయంలో కీలక పాత్రలు పోషించా ల్సిన సంస్థలు పరిశ్ర మలను ప్రోత్సహించ డంలో విఫలమయ్యాయని తెలి పింది. దీని పర్యవసానంగా ఫ్యాబ్‌సిటీలో మొత్తం 1075 ఎకరాలకు గానూ 712 ఎకరాలు ఇంకా నిరు పయోగంగా ఉన్నట్లు వెల్లడించింది. ఎలక్ట్రానిక్ సంస్థల సముదాయం పథకం మార్గదర్శకాల ప్రకారం భాగస్వామ్య సంస్థల నుంచి కనీస పెట్టుబడులను టీఎస్ఐఐసీ నిర్ధారిం చుకోలేకపోవడంతో నష్టం జరిగిందని తెలిపింది. 5.17 లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు ఫ్యాబ్‌సిటీ ప్రాజెక్టు రూపక ల్పన చేసినా ప్రభుత్వం అవగాహన కుదుర్చుకున్న సెమ్ ఇండియా, ఇంటలెక్ట్ అనే సంస్థలు పెట్టుబడులు తీసుకురా వడంలో విఫలమైనట్లు తెలిపింది. ఈ కారణంగా 5.17లక్షల మందికి ఉపాధి కల్పించేందుకు ప్రారం భించిన ప్రాజెక్టులో 3,016 మందికి మాత్రమే ఉపాధి దక్కినట్లు వెల్లడించింది. టీహబ్, ఇన్నోవేషన్ ఇన్ మల్టీమీడియా, యానిమేషన్, గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్( ఇమేజ్) భవనాల నిర్మాణానికి సంబంధించి సల హాదారుల ఎంపిక విషయంలో లోపాలు ఉన్నట్లు వివరించింది. ఐటీఐఆర్ ప్రాజెక్టు అమలులో రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య పాత్ర పోషించాల్సి ఉన్నా ఆ మేర జాగ్ర త్తలు తీసుకోలేదని ఆక్షేపించింది. ఈ ప్రాజెక్టు కింద అంత ర్గత, వెలుపల మౌలిక సదుపాయల నిర్మాణం కోసం కేంద్రం ఇచ్చే రూ. 165కోట్లు సద్వినియోగం చేసుకోలేదని తెలిపింది. నగరం నుంచి రూ.85 కోట్లతో ఎయిర్‌పోర్టు వరకు ఎంఎంటీ ఎస్ (మల్టీమోడల్ ట్రాన్స్‌పోర్టు సిస్టమ్) పొడిగింపు, రూ.80 కోట్లతో మూసాపేట నుంచి బీహెచ్ఈఎల్ జంక్షన్‌ను కలిపే రేడియల్ రోడ్డును ఉన్నతీకరించే పనులకు ఆమోదం లభిం చినా ఈ పనులు మొదలు పెట్టలేదని తెలిపింది. వీటికి ప్రభుత్వ సమాధానాలు కూడా సరిగా లేవని పేర్కొంది.

### 'మిషన్ కాకతీయ'లో అవినీతి

మిషన్‌కాకతీయ పనుల్లో జరిగిన అవినీతిని కాగ్ బయటపెట్టింది. వికారాబాద్ జిల్లా కుల్కచర్ల చెరువులో పూడికతీతకు రూ.25,21,368లు ఖర్చుచేశారు. చెరువులో 58,500 ఘనపు మీటర్ల పూడిక తీయాలి. కానీ వాస్తవంగా 46,929 ఘనపు మీటర్ల మాత్రమే పూడిక తీశారు. 11,571 ఘనపు మీటర్ల పూడిక తీయకుండానే డబ్బులు డ్రా చేశారు. దాదాపు 19శాతం పూడిక తక్కువ తీశారు. ఈ మేర నిధులన్నీ కైంకర్యం చేశారని అవినీతిని కాగ్ ఎత్తిచూపింది.



## స్కూళ్లలో కనీస సౌకర్యాలు కరువు

విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చి ఏడేళ్లు గడిచినప్పటికీ పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన ఇంకా అంతంత మాత్రంగానే ఉన్నాయి. కొత్త పాఠశాలల నిర్మాణ పనులు పూర్తికాలేదు. పలు స్కూళ్లు మౌలిక సదుపాయల లేమితో సతమతమవుతున్నాయి. విద్యాహక్కు చట్టం అమల్లో భాగంగా కొత్త స్కూళ్ల ఏర్పాటు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం భారీగా నిధులు కేటాయించారు. అనేకచోట్ల స్కూళ్లలో కనీస సౌకర్యాలు లేవు. విద్యాహక్కు చట్టం సెక్షన్ 19ప్రకారం నాణ్యత ప్రమాణాలు లేని పాఠశాలలను ప్రారంభించకూడదు. ప్రభుత్వం వాటికి గుర్తింపు ఇవ్వకూడదు. కానీ, అనేక చోట్ల స్కూళ్లు అరకొర సౌకర్యాలతోనే ప్రారంభించారు. 75 శాతం స్కూళ్లలో ర్యాంపులు, రైలింగ్ వంటి ప్రాథమిక వసతులు లేవు. 40శాతం బడులకు ఆటస్థలాలు, ప్రహరీలు లేవు. వీటికి గ్రంథాలయ వసతి కల్పించామని చెబుతున్నారు. కానీ ఇక్కడ వసతులు లేవని ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారంలోని ఎంపీపీ స్కూల్‌లో గ్రంథాలయం చూస్తే తెలుస్తుందని కాగ్ చిత్రపటాన్ని విడుదల చేసింది. అక్కడ బల్లలు, కప్‌బోర్డు, దీపాలు లేవు. అలాగే స్కూళ్లలో వంటగదుల నిర్మాణం కోసం నిధులు కేటాయించినా సక్రమంగా ఖర్చు చేయలేదు. ఇంకా అనేక స్కూళ్లలో వంటగదులు నిర్మించలేదు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ఎదులాబాద్ జడ్పీహెచ్ఎస్ (బాలుర) స్కూల్‌లో ఆరుబయటే వంట చేస్తున్న విషయాన్ని బయటపెట్టింది.

Andhra Jyothi_30 March 2018

# 250 కోట్లిచ్చినా.. పైసా ఖర్చు చేయలేదు!

- గిరిజన ప్రాంతాల్లో తారు రోడ్లేయలేదు
- 3 జిల్లాల్లో నిధులు వెచ్చించని ఐటీడీఏలు
- దళితులకు భూ పంపిణీ అమలులో లోపాలు

హైదరాబాద్, మార్చి 29 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్ జిల్లాల్లో తారు రోడ్ల నిర్మాణానికి బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించినా.. ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదని కాగ్ నివేదికలో వెల్లడించింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో ఐటీడీఏ పరిధిలోని జిల్లాల్లో తారు రోడ్ల నిర్మాణానికి ఈ నిధులు కేటాయించగా.. పైసా ఖర్చు చేయలేదని పేర్కొంది. టెండర్లు ఖరారవని కారణంగా నిధులు వినియోగించలేదని సంక్షేమశాఖ అధికారులు చెప్పారని వివరించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి పలు సంక్షేమ పథకాల అమలుపై కాగ్ నివేదికలో పలు అంశాలను వెల్లడించింది. అందులో ప్రధాన అంశాలు..

- కల్యాణలక్ష్మి పథకం కింద ఒక్కొక్కరికి రూ.51 వేలు ఇచ్చేందుకు బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించగా రూ.119.33 కోట్లే ఖర్చు చేశారు.
- ఎస్సీ హాస్టళ్లలో విద్యార్థులకు అదనపు సౌకర్యాలు కల్పించేందుకు రూ.130 కోట్లు కేటాయించారు. కానీ, నయా పైసా కూడా ఖర్చు చేయలేదు.
- ఎస్సీ సబ్‌ప్లాన్‌కు ప్రభుత్వం 2016-17లో రూ.9191 కోట్లు కేటాయించి కేవలం 40శాతం నిధులే ఖర్చు చేసింది. ఎస్టీలకు రూ.5594 కోట్లు కేటాయించగా 43శాతం నిధులే ఖర్చయ్యాయి.
- దళితులకు మూడెకరాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినప్పటికీ.. పథకం అమలు లోపభూయిష్టంగా ఉండడం వల్ల లక్ష్యం నెరవేరడం లేదు.

Andhra Jyothi_31 March 2018

# కాగ్ నివేదిక ప్రభుత్వానికి చెంపపెట్టు: లక్ష్మణ్

- ప్రభుత్వానివన్నీ దొంగ లెక్కలే: దాసోజు
- ప్రజలను మభ్యపెడుతున్న టీఆర్ఎస్: సండ్ర





హైదరాబాద్, మార్చి 30 (ఆంధ్రజ్యోతి) : కాగ్ నివేదిక ప్రభుత్వానికి చెంపపెట్టు అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. టీఆర్ఎస్ అవినీతి పాలన, ఆర్థిక వ్యవస్థను గాలికొదిలేసిన తీరును నివేదిక బట్టబయలు చేసిందని అన్నారు. రాష్ట్రం అప్పులపాలైందని తాము ఎత్తిచూపితే ప్రభుత్వం ఎదురు దాడికి దిగిందని.. తమ వాదన సరైనదేనని ఇప్పుడు తేలిందని పేర్కొన్నారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ వివిధ ఆర్థిక సంస్థల నుంచి తీసుకువచ్చిన అప్పులను కూడా ఆదాయంగా చూపడం కంటే విడ్డూరం ఉంటుందా? అని నిలదీశారు. సినీనటుడు ప్రకాశ్‌రాజ్, సీఎం కేసీఆర్ భేటీపై స్పందిస్తూ.. ప్రకాశ్‌రాజ్.. ఎవరు? అని ఎద్దేవా చేశారు. కర్ణాటక ఎన్నికల తర్వాతే పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా తెలంగాణ పర్యటనకు వస్తారని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బడ్జెట్‌లో ప్రభుత్వం చెప్పినవన్నీ దొంగ లెక్కలేనని కాగ్ నివేదిక ద్వారా స్పష్టమైందని, అప్పులను ఆదాయంగా చూపే సన్నాసి ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేదని టీపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ కుమార్ మండిపడ్డారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిపై కాంగ్రెస్ చెప్పిన మాటలన్నీ నిజమేనని మరోసారి రుజువైందన్నారు. ఈ నివేదికతో కేసీఆర్ బండారం బయట పడిందని, ఆయనది సత్యం రామలింగరాజు తరహా నేరమని అభివర్ణించారు. బడ్జెట్ సమావేశాల్లో కేసీఆర్.. కల్వకుంట్ల రాజ్యాంగాన్ని అమలు చేశారని శాసన మండలిలో కాంగ్రెస్ ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి అన్నారు. అసెంబ్లీ మీడియా హాల్‌లో ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రం అంటూ కేసీఆర్ చెప్పినవన్నీ కాకి లెక్కలేనని ఆరోపించారు. కాగ్ నివేదికపై కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందంటూ కేసీఆర్ చెబుతున్న మాటలు నీటి మూటలేనని కాగ్ నివేదికతో స్పష్టమైందని టీడీపీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య విమర్శించారు. ఇకనైనా అబద్ధాలతో ప్రజలు, ప్రతిపక్షాలను మభ్యపెట్టటం మానుకోవాలని కేసీఆర్‌కు సూచించారు. వాస్తవాలు బయటపడతాయన్న భయంతోనే అసెంబ్లీలో ప్రతిపక్షాల గొంతునొక్కుతున్నారని ఓ ప్రకటనలో విమర్శించారు. బడ్జెట్ సమావేశాలను టీఆర్ఎస్ ప్రభుత్వం తూతూమంత్రంగా నిర్వహించిందని, రాజ్యాంగబద్ధంగా సమావేశాలు కొనసాగలేదని టీడీపీ ఎమ్మెల్యే ఆర్.కృష్ణయ్య అసంతృప్తి వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని మీడియా హాల్‌లో ఆయన మాట్లాడుతూ కాగ్ నివేదికలో పేర్కొన్న అవకతవకలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

Andhra Prabha_30 March 2018

# సర్కార్‌పై కాగ్ అక్షింతలు

**● మిషన్ కాకతీయ తొలిదశ పనుల్లో జాప్యం ● ప్రైవేట్ పాఠశాలల్లో రిజర్వేషన్లు అమలు కావడంలేదు ● ఐటీ భూముల్లో కనీస వసతులు లేవు ● క్రీడా ప్రోత్సాహానికి ప్రాధాన్యత లేదు**

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** రాష్ట్రంలోని ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం కింద 25 శాతం రిజర్వేషన్లు అమలు కావడం లేదని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) ఎత్తి చూపింది. రాష్ట్రంలో మధ్యలో బడి మానేస్తున్న పిల్లల సంఖ్య అధికంగా ఉంటోందని తెలిపింది. విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన ఏర్పాటు కావలసిన సలహా మండలి అంశాన్ని కూడా ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించింది. కాగ్ నివేదికను గురువారం శాసనసభలో ఆర్థికమంత్రి ఈటెల రాజేందర్ ప్రవేశపెట్టారు. ఈ నివేదికలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి అనేక లోటుపాట్లు, లొసుగులు, అధిక చెల్లింపుల అంశాన్ని లేవనెత్తింది. రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి తగిన ప్రాధాన్యత లభించడం లేదని పేర్కొంది. రెండు శాతం క్రీడా రిజర్వేషన్ కేవలం పోలీస్ శాఖ చేపడుతున్న నియామకాల్లోనే అమలు చేస్తున్నారు తప్ప మిగతా



విభాగాల్లో ఈ రిజర్వేషన్లను పట్టించుకోవడం లేదని తెలిపింది. వరంగల్, ఖమ్మం, కరీంనగర్ నగర పాలక సంస్థలకు ప్రభుత్వం కేటాయించిన నిధులను ఖర్చు చేయడం లేదని ఆరోపించింది. రాష్ట్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సంస్థలకు కేటాయించిన భూముల్లో కనీస వసతులు కల్పించడం లేదని పేర్కొంది. ప్రభుత్వ వైద్యసేవల్లో ప్రమాణాలు పాటించకపోవడంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయించి వైద్యం చేయించుకుంటున్నారని కాగ్ ఆరోపించింది. వాహనాలకు బిగించే సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ల అమలులో అనేక లోపాలున్నాయని గుర్తించింది. విద్యుత్ పంపిణీ సంస్థలు వసూలు చేసిన సుంకాలను సకాలంలో రాష్ట్ర ఖజానాలో జమ చేయలేదని తెలిపింది. దేశంలోనే అతి పెద్దదిగా చెబుకుంటున్న టి-హబ్ రెండవ దశ ఇమేజ్ భవన నిర్మాణంలో ప్రభు త్వంపై అదనపు భారం పడిందని పేర్కొంది. దళితు లకు పంపిణీ చేస్తున్న ఉచిత భూముల పథకంలో అనేక లోపాటు తలెత్తుతున్నాయని తెలిపింది. ఏడాదిలోపు పిల్లలకు వ్యాధి నిరోధక వైద్యం చేయించే విషయంలో ప్రభుత్వం ఆశించిన లక్ష్యాలను సాధించిందని పేర్కొంది. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులను పూర్తిగా వినియోగించడం లేదని, మిషన్ కాకతీయ మొదటిదశ పనుల్లో తీవ్ర జాప్యం జరిగిందని ఆరోపించింది.

Andhra Prabha_30 March 2018

# టీకాల్లో వందశాతం సక్సెస్

**● 2012-17దస్త్రాలను పరిశీలించిన కాగ్**

**హైదరాబాద్ ,ఆంధ్రప్రభ :** రాష్ట్రంలో నార్మల్ ప్రసవాల తగ్గిపోయిందని 45 శాతం ప్రసవాలు కోత విధానంలోనే జరుగుతున్నాయని భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ నివేదిక (కాగ్) తన రిపోర్టులో పేర్కొంది. ప్రైవేటు ఆస్పత్రుల్లో 67 శాతంగా ఉన్నాయని ఆ రిపోర్టులో తెలిపింది. ఏడాదిలోపు పిల్లలకు వ్యాధినిరోధక టీకాల విషయంలో రాష్ట్రం నూరుశాతం లక్ష్యాలను సాధించిందని పేర్కొంది. దీంతోపాటు ప్రసూతి మరణాల రేటు, ఫెర్టిలిటీ రేటు రాష్ట్రం మొత్తం మీద తగిన స్థాయిలోనే ఉన్నాయన్నారు. గ్రామ పంచాయతీ, పంచాయతీ సమితి, జిల్లా పరిషత్ ఇలా ప్రతిస్థాయిలోనూ పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేసేందుకు ఎన్ఆర్‌హెచ్ఎం కృషి చేస్తుందన్నారు. జిల్లా స్థాయిలోనూ, కిందిస్థాయిలోనూ ప్రజారోగ్య, మౌలిక వసతులను నియంత్రించడం, నిర్వహించడం కోసం ఇది దిశానిర్దేశం చేయవలసి ఉంటుందని కాగ్ తెలిపింది. ఇక సబ్‌సెంటర్ల మరింత సన్నిహితంగా ఉండి, ఇటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, అటు ప్రజావళికి మధ్య అనుసంధానం కల్పిస్తాయి.

### ఎన్ఆర్‌హెచ్ఎం కేంద్ర సౌజన్య పథకంగా అమలు

ఎన్ఆర్‌హెచ్ఎం కేంద్ర సౌజన్య పథకంగా అమలు జరుగుతోందని కాగ్ పేర్కొంది. దీనికి నిధులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 2014-15 సంవత్సరం వరకు 75:25 నిష్పత్తిలో సమకూర్చగా దీనిని 2015-16 నుంచి 60:40గా సవరించారని తెలిపింది. ఈ పథకం నిధులన్నీ కలిపి మిషన్ ఫ్లెక్సీ పూల్‌గా కింద జమచేస్తారు. తదుపరి మొత్తాన్ని పలు అంశాల కింద విభజిస్తారని కాగ్ పేర్కొంది.

# భూ పంపిణీలో లోపాలు

**హైదరాబాద్, ఆంధ్రప్రభ :** షెడ్యూల్డ్ కులాలకు ఆర్థిక సహాయం పథకాలు ఆశించిన మేర అమలు కావడం లేదని కాగ్ నివేదకలో బయట పడింది. 2014 నుంచి 2017 వరకు నిర్దేశించిన ఆర్థిక లక్ష్యానికి, నిర్ణిత సంఖ్యలో ఎస్సీ లబ్ధిదారులకు ప్రయోజనం కల్పించడంలో తెలంగాణ ప్రభుత్వం విఫలమైందని సూచించారు. వార్షిక కార్యాచరణ ప్రణాళికలను కార్పోరేషన్ స్థాయిలోనే రూపొందించారని, జిల్లాల నుంచి రావాల్సిన ప్రతిపాదనలు పరిగణలోకి తీసుకోలేదన్నారు. పారిశ్రామిక వ్యాపార సేవల పథకం కింద ఆర్థిక సహాయం కల్పించే ప్రయోజనం ఒనగూరలేదని కాగ్ నివేదికలో స్పష్టమైంది. కార్పోరేషన్ అభివృద్ధికి గాను ఓబీఎంఎంఎస్‌సాఫ్ట్‌వేర్ పోర్టల్‌లోని డేటా బేస్ అంత నమ్మదగినది లేదని చెప్పింది. లబ్ధిదారుడు యూనిట్ కోసం దరఖాస్తు చేసుకున్న రోజు నుంచి నిధులు మంజూరు చేసే వరకు ప్రతి దశలోనూ విపరీతమైన జాప్యం జరిగిందని వివరించారు. భూమి కొనుగోలు పథకం, భూముల ఎంపికలో పొరపాటు, లబ్ధిదారులు గుర్తింపు ప్రక్రియలో లోపాలున్నాయని కాగ్ స్పష్టం చేసింది.

# అగ్గి పడితే బుగ్గే

ఈనాడు, హైదరాబాద్: అగ్నిమాపక కేంద్రాల్లో మౌలిక వసతులు, పరికరాలు తగినంతగా లేవని.. రాష్ట్రంలో 2,596 అగ్నిమాపక కేంద్రాలు అవసరమైతే 96 మాత్రమే ఉన్నాయని 'కాగ్' ఆందోళన వ్యక్తం చేసింది. 2014 జూన్ నుంచి 2017 జులై వరకు దస్త్రాల్ని విశ్లేషించింది.

- బడ్జెట్ కేటాయింపుల్లో అగ్నిమాపకశాఖకు ప్రాధాన్యం దక్కట్లేదు. శాఖను పటిష్టపరిచేందుకు ఉప సంఘం (సబ్‌కమిటీ) చేసిన ప్రధాన సిఫార్సుల్ని ఎనిమిదేళ్లయినా రాష్ట్రప్రభుత్వం అమలు చేయలేదు.
- 2014-17 మధ్య ఆరు అగ్నిమాపక కేంద్రాలు మంజూరైతే రెండే ఏర్పాటయ్యాయి. మొత్తంగా తెలంగాణలో అగ్నిమాపక కేంద్రాల కొరత 96 శాతంగా ఉంది. ఫైర్‌మన్, డ్రైవర్ ఆపరేటర్ వంటి కీలక పోస్టుల్లో కొరత ఉంది.
- ఈ ప్రభావం విపత్తు స్పందన సమయంపై పడుతుంది. అగ్నిమాపక శకటం- పట్టణప్రాంతాల్లో ఐదు నిమిషాల్లోపు చేరుకోవాలి. కానీ 93 నిమిషాలు పడుతోంది. గ్రామీణప్రాంతాల్లో 20 నిమిషాల్లోపు చేరుకోవాలి. 158 నిమిషాలు పడుతోంది.

| ఏడాది | నిధుల అవశ్యకత | ఇచ్చినవి (రూ.కోట్లలో) |
|---|---|---|
| 2014-15 | 117 | 56 |
| 2014-16 | 205 | 92 |
| 2016-17 | 240 | 120 |

# పద్ధతిలేని పద్దులు



హైదరాబాద్ ఏజీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ అజాయబ్ సింగ్

ఈనాడు, హైదరాబాద్: వేలాది కోట్ల రూపాయల కేటాయింపులు ఉంటున్నా నిధుల వ్యయం మాత్రం నిరాశాజనకంగా ఉందని కాగ్ తేల్చి చెప్పింది. ఆరోగ్యం, విద్య, పురపాలన, ఎస్సీ, ఎస్టీ సంక్షేమం కోసం కేటాయిస్తున్న నిధుల్లో అత్యధికం వ్యయం కావడంలేదని స్పష్టం చేసింది. మొత్తం వ్యయంలో పెట్టుబడి వ్యయం ఇతర రాష్ట్రాలకంటే తెలంగాణలో ఎక్కువగా ఉందని కాగ్ పేర్కొనడం ఆశాజనకం. ఇది మెరుగైన దీర్ఘకాలిక ఆర్థిక నిర్వహణను సూచిస్తోందని వివరించింది. తెలంగాణ ఆర్థిక నిర్వహణ మారాల్సిన అవసరం ఉందని కాగ్ పేర్కొంది. సరైన ఆర్థిక పద్ధతులు పాటించకపోవడంతో రెవెన్యూ మిగులు ఎక్కువ చేసి చూపారని, ఎఫ్‌ఆర్‌బీఎం నిర్దేశించిన పరిమితి కంటే ఎక్కువగా ఉందని తెలిపింది. రాష్ట్రానికి రుణాలు పెనుభారం కాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలంటూ రుణాల చెల్లింపునకు ఎక్కువ మొత్తం వ్యయం చేయాల్సి వస్తుందనే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలంది. ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధుల వ్యయానికి చట్టబద్ధత ఉన్నా సగానికి సగం నిధులు వ్యయం కాలేదంది. సత్వర సాగునీటి ప్రయోజన పథకం కింద నిధులు వ్యయమైనా ఫలితాలు అందిరాలేదని చెప్పింది. మిషన్ కాకతీయలో మార్గదర్శకాల మేరకు పనులకు ప్రాధాన్యం ఇవ్వలేదంది. వివిధ శాఖల్లో రూ. వందల కోట్లు ఖర్చు చేయకపోవడం, పీడీ ఖాతాల్లో రూ.10,000 కోట్ల దాకా మూలుగుతుండటం, అదనపు వ్యయాలను ఆమోదించుకోకపోవడం, నిబంధనలకు విరుద్ధంగా నిధుల వినియోగం వంటి లోపాలను కాగ్ స్పష్టం చేసింది.

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన కాగ్ నివేదికలను గురువారం శాసనసభలో ప్రవేశపెట్టారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆర్థిక స్థితిగతులు, ఆర్థిక రంగం, స్థానిక సంస్థలు, రెవెన్యూ రంగం, ప్రభుత్వ రంగసంస్థలు, సామాన్య-సామాజిక రంగాలకు నివేదికలను అందుబాటులోకి తెచ్చారు. జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం నిధులు ఏ సంవత్సరమూ పూర్తిగా వ్యయం కాలేదంది. రాష్ట్రంలో సీజేరియన్‌లు జాతీయ సగటు కంటే ఎక్కువగా ఉన్నాయని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత తీవ్రంగా ఉందని వివరించింది. నిర్బంధ విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చినా బడి మానేస్తున్న పిల్లల సంఖ్య ఎక్కువగా ఉందని, ప్రధానంగా ఎస్సీ,ఎస్టీ బాలబాలికల్లో ఇది ఎక్కువగా ఉందని తెలిపింది. క్రీడారంగానికి నామమాత్రపు నిధులే దక్కుతున్నాయని తెలిపింది. రాష్ట్రంలో అగ్నిమాపక కేంద్రాల కొరత తీవ్రంగా ఉందని పేర్కొంది. పన్నురాబడులపై ఉదాసీనత వల్ల కోట్ల రూపాయల రాబడులకు గండి పడుతోందని తెలిపింది. ఐటీ, ఇతర పరిశ్రమలకు కేటాయించిన భూములు నిరుపయోగంగా ఉన్నాయని పాక్షికంగా వినియోగిస్తుండగా, నిర్ణీత సమయంలో వినియోగం దిశగా వీటిపై పర్యవేక్షణ లేదంది. ఎస్పీడీసీఎల్ రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి విధించిన గరిష్ఠ సీలింగ్ పరిమితి కన్నా ఎక్కువ ధరలకు విద్యుత్ కొనడం వల్ల 2012-17 మధ్య కాలంలో రూ.5820 కోట్లు అధికంగా వ్యయమైందని తేల్చింది. ఆరు ప్రభుత్వ రంగ సంస్థలు నష్టాలతో సతమతమవుతున్నాయంది. హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో ఆస్తిపన్ను రాబడుల్లో నిర్లక్ష్యం స్పష్టమవుతోందని పేర్కొంది.

### పెట్టుబడి వ్యయంలో ఆదర్శం

మొత్తం వ్యయంలో పెట్టుబడి వ్యయం ఇతర రాష్ట్రాలకంటే తెలంగాణలో ఎక్కువగా ఉంది. పెట్టుబడి వ్యయం రాష్ట్రంలో 28.22 శాతం కాగా సాధారణవర్గం రాష్ట్రాల సగటు 19.70 శాతం. ఇది మెరుగైన దీర్ఘకాలిక ఆర్థిక నిర్వహణను సూచిస్తోంది. ఆర్థిక సేవల రంగంలో మొత్తం వ్యయంలో పెట్టుబడి వ్యయం వాటా వ్యవసాయం, అనుబంధ రంగాలు, సాగునీరు, విద్యుత్తు, రవాణా రంగాల్లో 58.59 శాతంగా ఉంది. ఇది 2015-16లోని 33.62 శాతం మాత్రమే. సాంఘికసేవలు, ఆర్థిక సేవలు(అభివృద్ధి) వ్యయం పెరగడం నిధుల వినియోగ సమర్థతను ప్రతిబింబిస్తుంది. ఆరోగ్యంపై వ్యయం సాధారణవర్గం రాష్ట్రాలతో సమానం. విద్యపై చేసిన వ్యయం ఇతర సాధారణ వర్గం రాష్ట్రాల సగటుకంటే ఇక్కడ తక్కువ.

#### ఆస్తుల కల్పనకు పెరిగిన ప్రాధాన్యం

తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధి, సామాజిక రంగంలో వ్యయం చేస్తున్న మొత్తం ఇతర రాష్ట్రాలకంటే ఎక్కువగా ఉందని కాగ్ అభిప్రాయపడింది. ఆరోగ్యంపై చేస్తున్న వ్యయంలో ఇతర రాష్ట్రాల సగటుతో సమానంగా ఉన్నా విద్యారంగంపై వ్యయం తక్కువగా ఉందని చెప్పింది. 2016-17 మొత్తం వ్యయంలో సామాజిక రంగం, అభివృద్ధి వ్యయం సాధారణ వర్గం రాష్ట్రాల సగటు కంటే తెలంగాణలో ఎక్కువగా ఉందని కాగ్ విశ్లేషించింది.

#### ఆరు నివేదికల ద్వారా విశ్లేషణ

–ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్

తెలంగాణకు సంబంధించి 2016-17 సంవత్సరానికి రాబడులు, వ్యయం, ఆర్థిక పరిస్థితి, పెరుగుతున్న రుణభారం, నిధుల వినియోగం సహా అనేకాంశాలను ఆరు కాగ్ నివేదికల ద్వారా విశ్లేషించినట్లు తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ అజాయబ్‌సింగ్ తెలిపారు. ఏజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆరు నివేదికల్లోని ముఖ్యాంశాలను వివరించారు.

# ఆటల్లేని బడులు

ఈనాడు, హైదరాబాద్: 'తెలంగాణ రాష్ట్రంలో క్రీడా కార్యకలాపాలకు తగిన ప్రేరణ, దిశానిర్దేశం కొరవడ్డాయి. క్రీడా విధానం మేరకు కేటాయించాల్సిన నిధుల్లో 9.75 శాతమే విడుదలయ్యాయి. రాష్ట్రంలోని 26 శాతం బడుల్లో క్రీడా సామగ్రి లేనేలేదు' అని కాగ్ తేల్చి చెప్పింది. ఉద్యోగాలకు సంబంధించి ప్రత్యక్ష నియామకాల్లో క్రీడా విధానంలో నిర్దేశించిన రెండు శాతం రిజర్వేషన్ నిబంధన ఒక్క పోలీసుశాఖలోనే అమలవుతోందని పేర్కొంది 16% పాఠశాలలకు ఆట మైదానాలు లేవు. 18% బడుల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేరు. ఐదు క్రీడా శిక్షణ సంస్థలకు 2014-17 మధ్య క్రీడా పరికరాలు లభించలేదు. పాతవాటికే మరమ్మతులు చేసి వాడుకుంటున్నారు.

**నిధుల కేటాయింపు, విడుదల (2014-17)**

- కేటాయించాల్సింది రూ.2,092 కోట్లు
- కేటాయించినవి రూ.270 కోట్లు
- విడుదల చేసినవి రూ.204 కోట్లు.

Vaartha_30 March 2018

# మందుల కొనుగోలులో నిర్లక్ష్యంతో నెరవేరని లక్ష్యం

## 'కాగ్ నివేదిక'

### కేటాయించిన నిధులను వినియోగించడంలో విఫలం
### ఉద్యోగుల కొరతతో పీహెచ్‌సీలలో వైద్య సేవలు శూన్యం
### సిజేరియన్లు అధికంగా జరుగుతున్నాయి
### పీహెచ్‌సి, ఏహెచ్‌లలో పారామెడికల్ సిబ్బంది లేరు
### వైద్య,ఆరోగ్య శాఖ సమీక్షలో 'కాగ్'

**హైదరాబాద్, మార్చి 29, ప్రభాతవార్త :** మందుల కొను గోలులో నిర్లక్ష్యంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరలేదనీ, దీంతో సాధారణ మందులు సైతం రోగులకు అత్య వసర వైద్య చికిత్సలు అందుబాటులోకి రాలేదని తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) నివేదిక పేర్కొంది. ప్రభుత్వం జాతీయ ఆరోగ్య పథకానికి నిధులను సకాలంలో అందజేయక పోవడం వల్ల పెద్ద మొ త్తంలో నిధులు మిగిలపోయాయనీ ఈ కారణంగా మాతాశిశు సంరక్షణ పథకానికి సంబంధించిన కార్యక్రమం విజయవంతం కాలేదని తెలిపింది. అదే విధంగా రాష్ట్రంలో కుటుంబ నియంత్రణ కార్య క్రమం అమలు కూడా అసమగ్రంగా ఉందని వివ రించింది. 2017 మార్చితో ముగిసిన ఆర్థిక సంవ త్సరానికి సంబంధించి సామాన్య-సామాజిక రంగా లపై కాగ్ వెలువరించిన నివేదికను ప్రభుత్వం గురు వారం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది. తెలంగాణ వైద్య, ఆరోగ్య శాఖపై సమగ్ర అధ్యయనం నిర్వహించిన కాగ్ నివేదికలో పొందుపరచిన వివరాల మేరకు రా ష్ట్రంలో తగినన్ని ఉన్నాయని ప్రభుత్వం చెప్పిందనీ, అయితే, తొలి రెఫరల్ యూనిట్లుగా పనిచేసే పీహె చ్‌సీలు తగిన సంఖ్యలో లేవన్న విషయం తమ పరిశీలనలో వెల్లడైందని స్పష్టం చేసింది. రా ష్ట్రంలో కొత్తగా 55 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ప్రభుత్వం 2012లో ఆమోదం తెలిపిందనీ, నమూ నాకు ఎంపిక చేసిన జిల్లాలలో 19 పీహెచ సీలను2014-17 మధ్య రూ.11.19 కోట్ల వ్య యంతో నిర్మించారనీ, అయితే, ఇవేవీ 2017 నాటికి ప్రజలకు అందుబాటులోకి రాలేదని పే ర్కొంది. ఇక్కడ సిబ్బందినీ, పరికరాలను సమ కూర్చక పోవడం ఇందుకు ప్రధాన కారణమనీ, దీని పై ప్రజారోగ్య శాఖ సంచాలకులను వివరణ కోరి నప్పుడు ఈ ఆరోగ్య కేంద్రాలను 9 నుంచి 33 నెలల క్రితమే నిర్మించామనీ, అయితే, ఉద్యోగాలను భర్తీ చేయలేక పోవడం వల్ల అవి ఇంకా అందు బాటులోకి రాలేదని చెప్పారని పేర్కొంది. ఖాళీలను భర్తీ చేసే విషయంలో ప్రభుత్వం ఆదేశాల కోసం ఎదురు చూస్తున్నామని ఆమె బదులిచ్చినట్లు కాగ్ నివేదికలో పేర్కొంది. ప్రజలకు వైద్య చికిత్సలు అందించడంలో కీలకంగా వ్యవహరించే వైద్య శాలల్లో మౌలిక వసతులు కల్పించడంలోనూ ప్రభు త్వం విఫలమైందని కాగ్ ఆరోపించింది. ప్రజలకు వైద్య సదుపాయాలు క్రియాశీలకంగా అంది ంచేం దుకు వీలుగా నిర్దేశించిన ప్రమాణాల మేరకు సబ్ సెంటర్లలోనూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో కనీస సదు పా యాలు లేకుండా సొంత భవనాలు, విద్యుత్తు, నీటి సరఫరా, వాహనాల వంటి పలు మౌలిక వసతుల నూ సమకూర్చవలసి ఉంటుందని పేర్కొంది. ఈ మేరకు కాగ్ అధ్యయన బృందం కొన్ని ఆరోగ ్య కేంద్రాలను తనిఖీ చేయగా, వాటికి సొంత భవ నాలు లేకపోవడం, సిబ్బంది కొరత వంటి కార ణాలు తమకు స్పష్టంగా కనిపించాయని తెలిపింది. అదే విధంగా కొన్ని ప్రాథమిక ఆరోగ ్య కేంద్రాలలో 19 శాతం ప్రసూతి గదుల కొరత, నవజాత శిశు వుల సంరక్షణ విభాగాల లోపం 17 శాతం ఉన్నట్లు తేలింది. కుటుంబ నియంత్రణకు సంబంధించి స్త్రీ, పురుషులకు వేర్వేరు థియేటర్లు లేకపోవడం వంటి లోపాలు కనిపించినట్లు తెలిపింది. అదే విధంగా వైద్య సేవలలో నాణ్యతా ప్రమాణాలు నెలకొల్పక పోవడంతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులను ఆ శ్రయించడం తప్పనిసరిగా మారిందని కాగ్ అధ్య యన బృందం అభిప్రాయపడింది. వివిధ స్థా యిలలోని ఆరోగ్య కేంద్రాలకు వాటి అవసరాలను బట్టి అక్కడ అందుబాటులో ఉంచవలసిన మం దులు, ఔషధాల జాబితాను ఖరారు చేసిందనీ, మ చ్చుకు కొన్ని సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ ఆసపత్రులు, జిల్లా వైద్యశాలల్లో అత్యవసర మందుల కొరతను తనిఖీ చేయగా, 2014-17 మధ్య మందుల కొరత 10 నుంచి 75 శాతం వరకు ఉన్న విషయంపై కాగ్ బృందం పరి శీలనలో వెల్లడైంది. దీనిపై వివరణ కోరగా, ప్రజా శ్రేయస్సు దృష్ట్యా రోగులు చికిత్సలకు దూరం కాకుండా, ప్రభుత్వ వైద్య శాలల్లో మందులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచుతామని ప్రభు త్వం కాగ్‌ను బదులిచ్చింది. నమూనా తనిఖీలు చేసిన వైద్యశాలల్లో రికార్డులు పరిశీలించగా, అక్కడ అత్యవసర పరికరాలలో తీవ్ర కొరత ఉన్నట్లు తెలి సిందని పేర్కొంది. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన సౌకర్యాలు లేవనీ సిజేరియన్లు ఎక్కువ చేస్తున్నట్లు తమ అధ్యయనంలో వెల్లడైందని పేర్కొంది. ఫలితంగా రోగులకు వ్యాధి నిర్ధారణ పరీక్షలు, ఎక్స్‌రే, ఈసీజీ మొదలైనవి ఉచితంగా ఎక్కడా లభించడం లేదని వారు సొంత ఖర్చులతో ఈ పరీక్షలను బయట చేయించుకోవలసి వస్తున్నదని పేర్కొంది. ప్రభుత్వం ఇందుకు బదులిస్తూ కాన్పు గదుల ఆధునీకరణలో భాగంగా అన్ని ఆసు పత్రులకు అవసరమైన పరికరాలను సాధ్యమైనంత త్వరగా సమకూరుస్తామని తెలిపింది. రాష్ట్రంలోని పీహెచ్‌సీలు, ఏరియా ఆసుపత్రులలో పారామెడికల్ సిబ్బంది కొరత 17 నుంచి గరిష ్ఠంగా 100 శాతం వరకూ ఉందనీ, అంతేకాకుండా అత్యున్నత ప్రమా ణాలతో పోలిస్తే ఈ వైద్యశాలల్లో స్టాఫ్ నర్సుల కొరత 17 శాతం, ఫార్మాసిస్టుల కొరత 18 శాతం, లాబ్‌టెక్నీషియన్ల కొరత 79 శాతం, రేడియోగ్రాఫర్ల కొరత 60 శాతం ఉన్నదని కాగ్ నివేదిక పేర్కొంది. దీనిపై వివరణ కోరగా, పారామెడికల్ సిబ్బంది నియామకాలు జరుగుతున్నాయని ప్రభుత్వం సమా ధానం ఇచ్చిందని కాగ్ వెల్లడించింది.

**కాగ్ సూచించిన సిఫార్సులు**

ప్రభుత్వం ప్రతీ ఏడాది వైద్య శాల స్థాయి సర్వేలను నిర్వహించి వైద్య సదుపాయాలలోని లోపాలను పసిగట్టి వాటిని సవరించాలనీ, కేంద్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులు సక్రమంగా వినియోగం అవు తున్నాయా లేదా అనే విషయాన్ని గమనించేందుకు తగిన యంత్రాంగాన్ని సమకూర్చుకోవాలనీ, కార్య క్రమాల అమలు కోసం నూరు శాతం నిధులను ఎప్పటికప్పుడు నిర్ధారించుకోవాలని సూచించింది. సహజ ప్రసవాల వల్ల కలిగే ప్రయోజనాలు, సీ సెక్షన్ ప్రసవాల వలన కలిగే అనర్థాలను ప్రభుత్వం ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రజలకు అవగాహన కలిగించాల్సిన అవసరం ఉందని పేర్కొంది.

రాష్ట్ర నాణ్యత హామీ సమితి, జిల్లా నాణ్యత సమితి అంతర్గత నాణ్యత హామీ బృందాలు తమ కార్యకలాపాలను పటిష్టపరచుకుని కార్యక్రమంలోని కీలక నిర్వహణ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వానికి సూచించింది.

Eenadu_30 March 2018

# సర్కారు వైద్యం డొల్ల


- ప్రైవేటును ఆశ్రయిస్తున్న రోగులు ■ మాతాశిశు మరణాలపై కొరవడిన సమీక్ష
- ప్రైవేటు ఆసుపత్రుల్లో 31 నుంచి 58 శాతానికి పెరిగిన కాన్పులు
- వీటిల్లో ప్రసవ కోతలు 67 శాతం ■ వైద్యఆరోగ్యశాఖపై కాగ్ నివేదిక


ఈనాడు - హైదరాబాద్

ప్రభుత్వ వైద్యసేవల్లో నాణ్యతా ప్రమాణాలు లోపించడం వల్ల రోగులు ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక వెల్లడించింది. ఆరోగ్య ఉపకేంద్రాల్లో పురుష సహాయకుల కొరత 100 శాతం ఉండగా.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సిబ్బంది కొరత 43 శాతం ఉందని తెలిపింది. రాష్ట్రంలో నాణ్యత హామీ సమితిలను ఏర్పాటుచేసినా.. 2014-17 నడుమ వైద్యసేవల మూల్యా నిర్ధారణ జరగలేదని తేల్చిచెప్పింది. రాష్ట్రంలో ప్రసూతి, శిశు మరణాల సమీక్షలను నిర్వహించకపోవడం.. ఒకవేళ నిర్వహించినా అవి క్రియాశీలంగా లేకపోవడంతో మాతాశిశు మరణాలకు దారితీసే పరిస్థితులను గుర్తించలేకపోయారని, తద్వారా నివారణ చర్యలపై దృష్టిపెట్టలేదని పేర్కొంది. ఆదిలాబాద్(152), ఖమ్మం(99), మహబూబ్‌నగర్(98) వంటి గిరిజన జిల్లాల్లో ప్రసూతి మరణాలు అధికంగా ఉన్నాయని, సగటున రాష్ట్రంలో ప్రతి లక్ష ప్రసవాలకు ప్రసూతి మరణాలు 92గా ఉందని తెలిపింది. ప్రైవేటు ఆసుపత్రుల్లో ప్రసవ కోతలను నియంత్రించడంలో ప్రభుత్వం సఫలం కాలేదని పేర్కొంది. మొత్తంగా జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకాల అమలు తీరు అంత సంతృప్తికరంగా లేదని కాగ్ తన నివేదికలో వెల్లడించింది. ఆడిట్ సమీక్షను 2017 ఏప్రిల్ నుంచి ఆగస్టు నెలల మధ్య చేపట్టింది. 2012-13 నుంచి 2016-17 సంవత్సరాల రికార్డులను కూడా పరిశీలించింది. మెదక్, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో తనిఖీ బృందం నిశితంగా పరిశీలనలు జరిపింది.


## ముఖ్యాంశాలివీ..


- ఆసుపత్రి స్థాయిలో వార్షిక సర్వేలు చేపట్టి, లోపాలను కనిపెట్టి, అంతరాయాలను తొలగించే ప్రయత్నం రాష్ట్రంలో ఎక్కడా జరగలేదు.
- జాతీయ ఆరోగ్య మిషన్ కింద విడుదలైన నిధులను ఏ సంవత్సరమూ పూర్తిస్థాయిలో ఖర్చు చేయలేదు. నిధుల వినియోగం 2012-14లో 38-44 శాతం ఉండగా.. 2014-17లో 39-46 శాతమే ఉంది.
- ఉచిత అత్యవసర మందుల పంపిణీ కింద 2014-17లో రూ.83.99 కోట్లు కేటాయించగా.. రాష్ట్ర ప్రభుత్వం రూ. 10.11 కోట్లు(12శాతం) మాత్రమే వాడుకుంది.
- ప్రసూతి వైద్యం నిధుల వినియోగంలో కొరత 2014-17లో 31 శాతం నుంచి 50 శాతం వరకూ ఉండగా.. పిల్లల ఆరోగ్య పరిరక్షణకు 2014-17 నడుమ ఆమోదించిన వ్యయంలో ఏ సంవత్సరం కూడా 26 శాతానికి మించలేదు.
- నాణ్యత పరిరక్షణ కోసం కేటాయించిన రూ.3.12 కోట్లలో 99శాతం నిధులు ఖర్చుకాలేదు.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2013-14లో 69 శాతమున్న ప్రసవాలు 2016-17లో 42 శాతానికి తగ్గిపోయాయి.
- ప్రైవేటు ఆసుపత్రుల్లో కాన్పులు 31 శాతం నుంచి 58 శాతానికి పెరిగాయి.
- సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ, జిల్లా ఆసుపత్రుల్లో వైద్యనిపుణుల కొరత 23 నుంచి గరిష్ఠంగా 73 శాతం వరకు ఉంది.
- ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది కొరత, వైద్యసేవలు సరిగా అందకపోవడం, మెరుగైన మౌలిక వసతులు కొరవడడం, ఆరోగ్య భద్రత ఆశించిన రీతిలో లేకపోవడం.. తదితర కారణాలతో ప్రజలు ప్రైవేటు ఆసుపత్రుల వైపు వెళ్తున్నారని నివేదిక స్పష్టంచేసింది.
- తెలంగాణలో మొత్తం ప్రసవాల్లో 45 శాతం కోత విధానంలోనే జరుగుతున్నాయి.
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవ కోతలు 33 శాతం కాగా. ప్రైవేటు ఆసుపత్రుల్లో 67 శాతం.
- గర్భిణుల్లో రక్తహీనత కేసులు 2012-13లో 1.42 లక్షలుండగా. 2016-17లో 2.93 లక్షలకు పెరిగాయి. ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీలో కొరత 2-19 శాతం వరకు ఉంది.
- 2012-17 నడుమ 41.93 లక్షల మంది గర్భిణులు తమ వివరాలను నమోదు చేసుకోగా.. 21.34 లక్షల(51శాతం) ప్రసవాలు మాత్రమే రికార్డుల్లోకెక్కాయి.
- 2012-2017 మధ్య కాలంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో జరిగిన ప్రసవాల్లో 21 నుంచి 36 శాతం వరకు తల్లీబిడ్డలను ప్రసవానంతరం 48 గంటల్లోపే ఇంటికి పంపించారు.
- 2017-18లో నిధులు సరిగా వినియోగించుకోకపోవడం, మళ్లించడం, తదితర వేర్వేరు రూపాల్లో సుమారు రూ. 64 కోట్ల మేరకు అక్రమాలు జరిగినట్లు వెల్లడించింది.




మూలం:రాష్ట్ర ఆరోగ్య సంఘం రికార్డులు




### ప్రసవాల తీరిది..

| సం. | మొత్తం ప్రసవాలు | ప్రభుత్వ వైద్యంలో (శాతం) | ప్రైవేటులో (శాతం) |
|---|---|---|---|
| 2013-14 | 3,85,435 | 2,65,113(69) | 1,20,322(31) |
| 2014-15 | 3,84,287 | 2,40,548(63) | 1,43,739(37) |
| 2015-16 | 3,75,957 | 1,93,412(51) | 1,82,545(49) |
| 2016-17 | 5,07,896 | 2,11,384(42) | 2,96,512(58) |

Eenadu_30 March 2018

# మూడెకరాలు.. ముచ్చటే!

- స్వయం ఉపాధి పథకాలు అంతంతే
- ఎస్సీ కార్పొరేషన్ పథకాల అమలుపై కాగ్ నివేదికలో వెల్లడి

ఈనాడు, హైదరాబాద్: బలహీన వర్గాలకు మూడెకరాల భూముల పంపిణీ లోపభూయిష్ఠంగా ఉందని కాగ్ ఆక్షేపించింది. సాగుకు వీల్లేని, నీటివసతి అందుబాటులో లేని భూములను పంపిణీ చేసినట్లు గుర్తించింది. కమిటీలు ఎంపిక చేసిన భూమి కాకుండా ఇతర భూములను వాస్తవ విలువకన్నా ఎక్కువ ధరలకు వ్యవసాయానికి వీల్లేని భూములు కొనుగోలు చేశారని తెలిపింది. గత మూడేళ్లలో 12,587 మంది లబ్ధిదారులకు పంపిణీ లక్ష్యంగా పెట్టుకున్నా, 2,866 మందికి మాత్రమే ప్రయోజనం కల్పించారని పేర్కొంది. లక్ష్యంలో 77 శాతం లోటుకు ఎస్సీ సంక్షేమ శాఖ రాష్ట్ర విభజనను కారణంగా చూపించగా, తెలంగాణ ఏర్పాటై మూడేళ్లు గడిచినందున సమాధానం ఆమోదయోగ్యంగా లేదని వెల్లడించింది. 'ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు లబ్ధిదారులకు సాగునీటి వసతి, ఒక ఏడాదికి పంట సహాయం ఇవ్వడం లేదు. స్వయం ఉపాధి కల్పించేందుకు ప్రతియేటా వార్షిక లక్ష్యాలు నిర్దేశించుకున్నా.. ఆ మేరకు యూనిట్లు మంజూరు చేయలేదు. పంచాయతీరాజ్, జిల్లా ఎస్సీ సహకార సొసైటీల మధ్య సమన్వయ లోపం, సకాలంలో లబ్ధిదారుల జాబితాలు సిద్ధం చేయకపోవడంతో ఈ పరిస్థితులు తలెత్తుతున్నాయి. వ్యవసాయ, తదితర రంగాల్లో వయోపరిమితి వయస్సు దాటిన వారికి రుణాలు మంజూరు చేశారు. స్వయం ఉపాధి రుణంలో సబ్సిడీ నిధులు తీసివేయగా, మిగతా రుణ మొత్తానికి బ్యాంకులు హామీ కింద కాలపరిమితితో కూడిన డిపాజిట్లు వసూలు చేయడంతో పేద లబ్ధిదారులు అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు." అని నివేదికలో కాగ్ పేర్కొంది.

- కరీంనగర్‌లో భూపంపిణీకి తొమ్మిది మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా.. ఆర్డీవో విచారణలో ఎనిమిది మంది అనర్హులు ఉన్నట్లు తేలింది. అర్హులను ఎంపిక చేయడంలో జరిగిన జాప్యం కారణంగా.. అప్పటికే ఇతరులకు పట్టాదారులు భూములను విక్రయించారు. మహబూబ్‌నగర్ వెల్టూర్‌లోనూ 31 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా. . ఏడుగురికి అప్పటికే భూమి ఉన్నట్లు వెల్లడైంది.
- భూపంపిణీ పూర్తయిన తరువాత రిజిస్ట్రేషన్‌కు ఏడాదికి పైగా సమయం పడుతుండటంతో రెండు పంటలతో పాటు, ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని కోల్పోవాల్సి వస్తోంది. భూపంపిణీ చేసిన లబ్ధిదారుల్లో 862 మందికి భూములను రిజిస్టర్ చేయలేదు. లబ్ధిదారులకు భూముల స్వాధీనం సకాలంలో కాకపోవడంతో ప్రయోజనాలు లభించలేదు.
- ఎస్సీ స్వయంఉపాధి పథకాలకు నిధుల విడుదలలో జాప్యంతో కేటాయింపులు, విడుదల మధ్య వ్యత్యాసం ఉంటోంది. కేంద్ర నిధుల విడుదలకు 19 నెలల జాప్యం జరుగుతోంది. కేంద్ర నిధుల్ని ఖర్చు చేయకున్నా ఖర్చు చేసినట్లు వినియోగపత్రాలు పంపిస్తోంది.
- సహకార సంస్థ అమలు చేసే పథకాలకు వార్షిక ప్రణాళికలు రాష్ట్రస్థాయిలో రూపొందించడం సరైంది కాదు. వార్షిక ప్రణాళికలను సిద్ధం చేసి ఆమోదించడంలో విపరీతమైన జాప్యం జరుగుతోంది. నిధుల ఖర్చు, సబ్సిడీల చెల్లింపు 50 శాతం కూడా దాటడం లేదు.
- ఖాతాలో రూ.163 కోట్ల నిధులున్నా ఖర్చవకుండా మిగిలిన డిపాజిట్లు రద్దు చేయాలని ఆర్థికశాఖ సూచించడంతో ఎస్సీ సంక్షేమశాఖలో నిధులు మురిగిపోయాయి. ఆర్థికశాఖ ఆదేశాలు ఎస్సీల అభివృద్ధికి విఘాతం కలిగించేలా ఉన్నాయి.
- స్వయంఉపాధిలో లబ్ధిదారులకు ఇచ్చే బ్యాంకు, రుణ ఖాతా నంబర్లు ఒకేలా ఉండగా, దాదాపు 747 మంది లబ్ధిదారుల్లో 293 మందికి రుణఖాతాల వివరాలు పునరావృతమయ్యాయి. 27 మందిలో 11 మందికి నకిలీ, నిర్వహణలోని ఖాతా నంబర్లు ఉన్నట్లు గుర్తించారు. లోపాలు, నకిలీల్ని గుర్తించే సాఫ్ట్‌వేర్ లేదు. దీంట్లో పలు లోపాలు ఉన్నాయి.

## 20 శాతంపైగా నిధులు మిగులే

సంక్షేమం, అభివృద్ధి లాంటి కీలక శాఖల్లో నిధుల వ్యయంపై ఉదాసీనత వ్యక్తమవుతోంది. గ్రాంటు, అప్రోప్రియేషన్‌లో కేటాయింపుల్లో 20% కంటే ఎక్కువ నిధులు మిగులుగా ఉంటున్నాయని కాగ్ విశ్లేషించింది. 20 శాతం కంటే ఎక్కువ మిగుళ్లు ఉండటంతో ఆశించిన ఫలితాలు అందలేదని అభిప్రాయపడింది.

### శాఖలు, మిగులు (రూ.కోట్లలో)

| శాఖ | 2014-15 | 2015-16 | 2016-17 |
|---|---|---|---|
| రెవెన్యూ వ్యయం | | | |
| ఉన్నత విద్య | 475 | 506 | 416 |
| వైద్య ఆరోగ్యం | 1299 | 1396 | 2724 |
| పురపాలకపట్టణాభివృద్ధి | 2646 | 1286 | 4121 |
| గృహనిర్మాణం | 697 | 529 | 1116 |
| సాంఘిక సంక్షేమం | 2196 | 3550 | 3309 |
| గిరిజన సంక్షేమం | 827 | 1421 | 1086 |
| మైనార్టీ సంక్షేమం | 726 | 556 | 483 |
| మహిళా శిశు సంక్షేమం | 812 | 411 | 493 |
| వ్యవసాయం | 1863 | 1366 | 1598 |
| క్యాపిటల్ వ్యయం | | | |
| రహదారులు, భవనాలు | 1377 | 3121 | 1929 |
| పాఠశాల విద్య | 193 | 54 | 490 |
| వైద్య ఆరోగ్యం | 586 | 574 | 495 |
| సాంఘిక సంక్షేమం | 181 | 231 | 1272 |
| గిరిజన సంక్షేమం | 110 | 241 | 789 |
| బీసీ సంక్షేమం | 116 | 227 | 246 |

Eenadu_30 March 2018

# కట్టుతప్పిన ప్రైవేటు బడి

ఈనాడు – హైదరాబాద్

'ప్రైవేటు విద్యాసంస్థలు అపరిమితంగా రుసుములు వసూలు చేస్తున్నాయి. ఏకమొత్తంగా క్యాపిటేషన్(డొనేషన్) రుసుములు, అధిక మొత్తంలో బోధనా రుసుములు వసూలు చేస్తున్నాయి. ఇది విద్యాహక్కు చట్టాన్ని అతిక్రమించడమే..' అని కాగ్ నివేదిక స్పష్టంచేసింది. ప్రైవేటు బడులపై సర్కారు నియంత్రణ కొరవడటాన్ని ఇది సూచిస్తోందని పేర్కొంది. పర్యవేక్షణ లోపించడం వల్ల యాజమాన్యాలు ఇష్టానుసారంగా వసూలు చేస్తున్నాయని పేర్కొంది. బోధన రుసుం ఏడాదికి రూ.16,500 నుంచి రూ.5.42 లక్షల వరకు ఉన్నట్లు గుర్తించింది. క్యాపిటేషన్ రుసుం రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకు తీసుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఖర్చు మాత్రం చేయడం లేదని కాగ్ ఎత్తిచూపింది. పాఠశాలలు వార్షిక పాలనానివేదికలు లేదా ఆడిట్ పద్దులను సమర్పించడం లేదని పేర్కొంది. సర్కారు బడులను మౌలిక వసతుల కొరత తీవ్రంగా వేధిస్తోందని వెల్లడించింది. రక్షిత తాగునీరు, విద్యుత్, గ్రంథాలయాలు, ఆటస్థలాలు లాంటి వసతులు లేని పాఠశాలల సంఖ్యను విద్యాశాఖ తక్కువగా చూపుతోందని పేర్కొంది. 2017 ఏప్రిల్-జులై నెలల మధ్య కాగ్ ఆడిట్ నిర్వహించింది. 2014-15 నుంచి 2016-17 సంవత్సరాల మధ్య దస్త్రాలను పరిశీలించింది. ప్రాజెక్టు అప్రూవల్ బోర్డు(పీఏబీ) 2014-17 సంవత్సరాలకు ఆమోదించిన బడ్జెట్‌తో పోలిస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.5,360.41 కోట్లు ఆమోదించి, విడుదల చేసింది మాత్రం రూ.2,693.55 కోట్లే. సర్వశిక్ష అభియాన్‌కు నిధులు అందజేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర జాప్యం చేస్తున్నాయని పేర్కొంది.

### గుర్తించిన లోపాల్లో కొన్ని..

- 2014-17 మధ్య నాణ్యమైన విద్య కోసం రూ.2,851 కోట్లు ఖర్చు చేసినట్లు చూపినా అందులో రూ.2,108.76 కోట్లు (74 శాతం) జీతాలు, కేజీబీవీలు, నిర్మాణాలకే వెచ్చించారు.
- మధ్యలో బడి మానేసిన వారు ప్రాథమిక స్థాయిలో 8%, ప్రాథకోన్నత స్థాయిలో 6%. ఎస్టీ సమాజంలో ప్రాథమిక విద్యస్థాయిలో 12%, ప్రాథమికోన్నత స్థాయిలో 7%.
- సమీపంలో బడివసతి లేనివారికి వేరే గ్రామానికి వెళ్లేందుకు రవాణా ఛార్జీలను ఇవ్వడంలో ప్రభుత్వం శ్రద్ధ చూపలేదు. 2015-16లో 15,406 మందికి రూ.4.62 కోట్లు కేటాయించగా, రూ.1.48 కోట్లే వినియోగించుకున్నారు. 2016-17లో నిధులే ఇవ్వలేదు. మొత్తం 44,412 మందికి రవాణా ఛార్జీలు అందలేదు.

### 88 పాఠశాలల పరిశీలనలో పరిస్థితి ఇదీ..

| మౌలిక వసతి లేమి | ఆడిట్ పరిశీలన | విద్యాశాఖ ప్రకారం |
|---|---|---|
| బాలబాలికలకు వేర్వేరుగా మరుగుదొడ్లు | 22 (25%) | బాలురకు 76, బాలికలకు 63 చోట్ల |
| ర్యాంపు, రైలింగ్ | 66 (75%) | 66 (75%) |
| రక్షిత తాగునీరు లేని బడులు | 38 (43%) | 15 (17%) |
| ఆటస్థలం లేని బడులు | 32 (36%) | 30 (34%) |
| పక్కా ప్రహరీలు లేనివి | 20 (23%) | 34 (39%) |
| గ్రంథాలయం లేనివి | 14 (16%) | 3 (3%) |
| విద్యుత్ లేనివి | 22 (25%) | 18 (20%) |



# ప్రభుత్వ పాఠశాలల్లో అమలు కాని విద్యాహక్కు

కె.అమర్

బాలలకు చదువు రాజ్యాంగపరమైన హక్కు అన్నది ఎవరూ కాదనలేరు. చదువుకోవడానికి నెలవైన పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుంటే చదువు ఎలా వంటబడుతుంది? అలాగే పాఠశాలల పరిసర వాతావరణం కూడా విద్యార్థులు ప్రశాంతంగా చదువుపైనే దృష్టి కేంద్రీకరిం చేందుకు అనువుగా ఉంటే తప్ప చదువు సాగదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులకు చదువుకోవడానికి కావలసిన సదు పాయాలు సమకూర్చడంలో విఫలమవుతున్నాయి. పాఠశాలలకు ఎన్నో సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. కాగ్ నివేదిక ప్రభుత్వాల లోపాలను ఎండగట్టింది. తెలంగాణ రాష్ట్రంలో 75 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో కనీస వసతులు లేవని తప్పు పట్టడం రాష్ట్ర విద్యాశాఖ నిర్వాకానికి నిలువుటద్దం అనే చెప్పక తప్పదు. రాష్ట్రంలో గత మూడు నాలుగేళ్లుగా ప్రాథమిక విద్యపై ప్రభుత్వం ఏమాత్రం శ్రద్ధ వహించడం లేదని క్షేత్రస్థాయి వాస్తవాలు రుజువు చేస్తున్నాయి. 45 శాతం స్కూళ్లకు ఆటస్థలాలు లేవని, 39 శాతం స్కూళ్లకు ప్రహరీ గోడలు లేవని కాగ్ బయటపెట్టింది. అంటే 12 768స్కూళ్లకు ఆటస్థలాలు లేవు. 11068 స్కూళ్లకు ప్రహరీ గోడలు లేవు. రాష్ట్ర సర్వశిక్షా అభియాన్ కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయకపోవడంతో విద్యాహక్కు చట్టం అమలు కావడం లేదు. నిధులు విడుదలలో 50 శాతం వరకు కోత కోస్తున్నారు. విద్యాహక్కు అమలుపై అసలు సమీక్షలే జరగడం లేదంటే ప్రభుత్వం ఎంత శ్రద్ధ వహిస్తోందో చెప్పవచ్చు. విద్యాశాఖ మంత్రి అధ్యక్షతన రాష్ట్ర సలహాసంఘం పనిచేయాల్సి ఉండగా ఇంతవరకు సలహాసంఘమే ఏర్పాటు కాకపోవడం గమనార్హం. రానురాను ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులసంఖ్య తగ్గుతుండగా ప్రైవేటుపాఠశాలల్లో విద్యార్థులసంఖ్య పెరుగుతోంది. 2014-17 మధ్య విద్యార్థుల సంఖ్య 20 వేల వరకు ప్రభుత్వపాఠశాలల్లో తగ్గిపోగా ప్రైవేటు ప్రాథమికోన్నత పాఠశాలల్లో 3వేలకు మించి పెరగడం ఏమనాలి?

తెలంగాణ రాష్ట్రంలో 25,736 ప్రభుత్వ పాఠశాలలుండగా 10,515 స్కూళ్లలో ఒక్కో దానిలో 40 మంది కన్నా తక్కువ మంది విద్యార్థులున్నారు. 1606 ప్రభుత్వ పాఠశాలలకు ఒక్క ఉపాధ్యాయుడు కూడా లేకపోవడం విశేషం. వంద మందికిపైగా విద్యార్థులున్న హైస్కూళ్లు 3779 ఉండగా మిగతా స్కూళ్లలో అంతకంటే తక్కువే ఉన్నారు. ఇందులో 41 నుంచి 100 వరకు విద్యార్థుల సంఖ్య ఉన్న స్కూళ్లు 722 ఉన్నాయి. ఒక్క టీచరైనా లేని పాఠశాలలు ఆదిలాబాద్ జిల్లాలో 437 వరకు కనిపిస్తున్నాయి. నిజామాబాద్‌లో 108, కరీంనగర్ 90, వరంగల్‌లో 86, ఖమ్మంలో 141, నల్గొండలో 109, మహబూబ్‌నగర్‌లో 47, రంగారెడ్డిలో 267 మెదక్‌లో 321 స్కూళ్లు ఉన్నాయి. ఈ పరిస్థితిని మార్చాలని విద్యార్థుల సంఖ్య పెంచడంతోపాటు ఉపాధ్యాయుల నియామకాలను సత్వరం పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలోని చాలా పాఠశాలల్లో తగినన్ని తరగతి గదులు లేవు. వరంగల్లో చెట్లకిందనే పాఠాలు చెప్పడం పరిపాటి అయింది. రంగారెడ్డి జిల్లాలో చాలా పాఠశాలల్లో కూర్చోడానికిబల్లలులేవు. 4583 ఉన్నతపాఠశాలల్లోనే 18,954 గదులు అవసరమవుతాయి. దీనికి 2047 కోట్లు ఖర్చు అవుతుందని అంచనాగా చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లాలో 100 పాఠశాలల్లో గదుల సమస్య కనిపిస్తోంది. ఖమ్మం జిల్లాలో సుమారు280 పాఠశాలల్లో 350తరగతి గదుల నిర్మాణం ఇంకా పూర్తికాలేదు. కరీంనగర్ జిల్లాలో 41 ప్రభుత్వ పాఠశాలలకు సొంత భవనాలులేవు. రాష్ట్రంలో ఎక్కువశాతం పాఠశాలల్లో మరుగుదొడ్లు, మూత్రశాలలున్నా నీరులేక వినియో గించడం లేదు. గత ఏడాది ప్రతి బడిలో కనీసం ఒకటైనా ఉండేలా 17,826 శౌచాలయాలు నిర్మించామని విద్యాశాఖ చెబుతున్నా నీటివసతి, నిర్వహణ సరిగ్గాలేక అంతగా అవి ఉపయోగంలోలేవు. ఇక దేశవ్యాప్తంగా జరిగిన సర్వేప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 600కుపైగా జిల్లాల్లో 44 శాతానికిపైగా బడులకు తరగతి గదులు సరిగ్గాలేవని తేలింది. విద్యాహక్కు చట్టంకింద 8కోట్లమంది బాలలను బడిబాట పట్టించాలని, ఉపాధ్యాయ ఖాళీలన్నింటినీ భర్తీ చేయాలని మార్గదర్శకాలు చెబుతున్నాయి. అదనపు తరగతిగదుల ఏర్పాటుతోపాటు బోధకుల నియామకం వంటి కార్యక్రమాల అమలుకు సర్వశిక్షా అభియాన్ కింద 2005-06లో కేంద్రం 7156కోట్లు కేటాయించింది. ఆతర్వాత సం॥ 10,004 కోట్ల వరకు కేటాయింపు పెంచారు. 2011-12 బడ్జెట్ లో 40 శాతం అధికంగాకేటాయించారు. ఆతర్వాత ఏడాది రూ.25,555 కోట్ల నిధులుపెంచారు. ఇలా కేటాయింపులు పెరు గుతున్నాయే తప్ప ప్రధానసమస్యలు పరిష్కారంకావడం లేదు.